ప్రజాశక్తి

బుధవారం 23 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పాఠశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు; (అంతర్‌చిత్రాల్లో) అస్వస్థతకు గురైన విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు, ఎంపిడిఒతో మాట్లాడుతున్న ప్రజలు

'గ్రీన్‌టెక్' నుండి దుర్వాసన

- ఐదుగురు విద్యార్థులకు అస్వస్థత
- విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ పార్టీల నేతల నిరసన
- పాఠశాల ఆవరణలో బైఠాయింపు
- ఎంపిడిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ కాలుష్యంతో ప్రజలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. తాజాగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం పాఠశాల ప్రార్థన సమయంలో షేర్ మహమ్మద్‌పేట గ్రామ సమీపంలోని గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ నుండి తీవ్ర దుర్వాసన వెలువడడంతో ఆ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థినులు ఐదుగురు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థునులు పొన్నెబోయిన బాలసైదా, బడుగుల మౌనిక, గుడారి నందిని, సుంకర అక్షిత, ఎడారి నాగసాయి వాంతులు చేసుకున్నారు. వాంతులు కావడం, తల తిరగటం, కడుపులో తిప్పటం వంటి ఇబ్బందులకు గురయ్యారు.

పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ పార్టీల నేతల నిరసన ఈ సంఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఒక్కసారిగా పాఠశాల వద్దకు వచ్చి ఆందోళన నిర్వహించారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలో బైఠాయించి నిరసన తెలిపారు. ప్రజలు, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అక్కడి నుండి వెంటనే తరలించాలని, తమ ఆరోగ్యం కాపాడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నినాదాలు చేశారు. ఎంపిడిఒ టి.జయచంద్ర, బూచవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్, వైద్య సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీ, పోలీసులు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకున్నారు. డాక్టర్ అనిల్ కుమార్ తమ సిబ్బందితో వాంతులు చేసుకున్న విద్యార్థులను పరీక్షించారు. వారిని మధ్యాహ్నం మూడు గంటల వరకు తమ పర్యవేక్షణలో ఉంచారు. ఎంపిడిఒ టి జయచంద్ర మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి వస్తున్న కాలుష్యంతో విద్యార్థులు వాంతులు చేసుకున్నట్లు చెబుతున్నారని, దీనిపై ఫ్యాక్టరీ వారిని సంప్రదిస్తే అన్ని అనుమతులతోనే తాము ఫ్యాక్టరీ నడుపుతున్నామని, ఎటువంటి కాలుష్యం రావట్లేదని చెబుతున్నారని అన్నారు. దీనిపై కోర్టుకెళితే సంబంధిత అధికారులు వచ్చి పరీక్షిస్తారని పేర్కొన్నారు. ఈ సంఘటనపై కలెక్టర్‌కు నివేదిక పంపుతామని తెలిపారు. ఈ సందర్భంగా

(మిగతా 6లో)

ఉపాధ్యాయుల నిరసన

- బందరు కలెక్టరేట్ వద్ద ధర్నా
- బకాయిలు చెల్లించాలని డిమాండ్
- 30న పిడిఎఫ్ ఎంఎల్‌సిల దీక్ష : కె.ఎస్.లక్ష్మణరావు

మాట్లాడుతున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : "మా అవసరాల నిమిత్తం మేము దాచుకున్న డబ్బుల కోసం ప్రభుత్వాన్ని ప్రాధేయపడటం ఎంటి..ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వం...ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు" అని పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ బకాయిలు, ఇవ్వాల్సిన సరెండర్ లీవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జివిఎస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన మంగళవారం మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద గల ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయాలేదన్నారు. వారు దాచుకున్న డబ్బులు రూ.1826 కోట్లు వారికే చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించకపోతే ఈనెల 30న పిడిఎఫ్ ఎంఎల్‌సిల పక్షాన నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. యుటిఎఫ్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ పిఆర్‌సి చర్చల సమయంలో ఈ ఏడాది మార్చి నాటికి అన్ని బకాయిలను చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య మాట్లాడుతూ ఒకపక్క ముఖ్యమంత్రి రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తున్నామని చెబుతూండగా, ఆర్థికశాఖ అధికారులు మాత్రం బాగోలేదంటూ 1వ తేదీన చెల్లించాల్సిన జీతాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ బకాయిలకు ఆదాయ పన్ను చెల్లించినా ఇప్పటికీ వారు ఖాతాల్లో జమ కాలేదన్నారు. యుటిఎఫ్ కష్ణాజిల్లా అధ్యక్షులు బి.కనకారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.ఎ.ఉమామహేశ్వరరావు, సహాధ్యక్షులు ఎమ్‌డి.షౌకత్ అలి, అపర్ణ పాల్గొన్నారు. ఈధర్నాలో ఎపి ఎన్‌జిఓస్ తూర్పు కష్ణా చైర్మన్ ఉల్లి కష్ణ, విద్యాశాఖ ఉద్యోగుల సంఘ నాయకులు హుస్సేన్, ఎం.రామ్ ప్రసాద్, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిహెచ్.జయరావు, ఐసిఇయు డివిజన్ అధ్యక్షులు జె.సుధాకర్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

శాస్త్రీయ పరిజ్ఞానానికి సైన్స్ ఎగ్జిబిషన్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : సృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ పరిజ్ఞానం విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతుందని, ఈ నేపథ్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ల నిర్వహణ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను తిలకించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీల్లో పాఠశాల స్థాయి, డిసెంబర్ 12,13 తేదీల్లో మండల స్థాయి, జనవరి 27,28 తేదీల్లో ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్లీనెస్, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్, ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లయిమెట్ చేంజస్, మాథమేటికల్ మోడలింగ్ అంశాలపై జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ఫిబ్రవరి 27,28 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని

(మిగతా 6లో)

రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

రోడ్డెక్కిన ధాన్యం రైతులు

వార్త మెయిన్ పేజీలో

సాగని గృహ నిర్మాణాలు!

- 4 వేలకుగాను పూర్తయింది 24 గృహాలే
- డిసెంబరుకల్లా నిర్మాణాలు అనుమానమే
- ఇదీ నున్న మోడల్ లే అవుట్లో పరిస్థితి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఎంతో ఆర్భాటంగా పేదలకు పట్టాలు పంపిణీ చేయడంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు పలుమార్లు శంకుస్థాపనలు చేసినా, ఇళ్ల నిర్మాణాలలో ఏమాత్రం పురోగతి కనిపించడంలేదు. ఉమ్మడి కష్ణాజిల్లాలోనే మోడల్ లే అవుట్గా ఉన్న విజయవాడ రూరల్ మండలం నున్న లే అవుట్లో ఇళ్ల నిర్మాణాల పరి స్థితి మరీ మందకొడిగా కొనసాగుతోంది. మండలంలోని గూడవల్లి, నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, నున్న, అంబాపురం గ్రామాలకు చెందిన సుమారు నాలుగు వేల మంది లబ్ధిదారులకు నున్న వికాస్ కాలేజీ రోడ్డులోని లే అవుట్లో ఇళ్లస్థలాలను పంపణీ చేశారు. ఆ తర్వాత సామూహికంగా శంకుస్థాపనలు చేశారు. ఏడాది క్రితం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా, ఇప్పటి వరకు కేవలం 24 నిర్మాణాలు మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. నున్న మోడల్ లే అవుట్లో మొత్తం 3,995 ఇళ్ల నిర్మాణాలకు గానూ 2,548 ఇళ్లు బిలో బేస్మెంట్ స్థాయిలో, 1,076 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో, 81 ఇళ్లు రూఫ్ లెవల్లో, 187 ఇళ్లు రూఫ్ కాస్ట్ లెవల్లో ఉన్నాయి. సాక్షాత్తు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దిల్లీరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చే యాలని లబ్దిదారులకు సూచించినా, సకా లంలో బిల్లులు మంజూరు

నున్న మోడల్ లే అవుట్లో గృహాల పరిస్థితి

కాకపోవడం, నిర్మాణ వ్యయం అధికంగా ఉండటంతో ఎక్కడ ఇళ్లు అక్కడే నిలిచిపోయాయి. ఇదిలా వుండగా, ఇటీవల కురిసిన వర్షానికి కాల నీలోని రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. దీంతో నిర్మాణాలు మరింత మందగించాయి.

పెరిగిన అంచనా వ్యయం

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి అదనంగా రూ.35 వేలు రుణం మంజూరు చేయించారు. ఆ లెక్కన ప్రభుత్వం మంజూరు చేసే రూ.1.80 లక్షలు, అదనపు రుణం రూ.35 వే లతో మొత్తం రూ.2.15 లక్షలు అవుతోంది. అయినప్పటికీ, నిర్మాణానికి రూ.6 లక్షల వ రకు ఖర్చవుతుండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలపై అంతగా దష్టి సారించడం లేదు. మరోవైపు కాలనీలో మౌలిక సదుపా యాల కల్పన అంతంత మాత్రంగానే ఉండ టంతో ఆ ప్రభావం ఇళ్ల నిర్మాణాలపై పడింది. నిధులు సకాలంలో మంజూరు చేయాలని, రుణ పరపతి పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

సిపిఎం మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం మాజీ కార్పొరేటర్ మండాపు వెంకటేశ్వరరావు (88) గుండెపోటుతో సోమవారం రాత్రి కృష్ణలంక 22వ డివిజన్ తన స్వగృహంలో మృతి చెందారు. వెంకటేశ్వరరావుకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య శివమ్మ సుదీర్ఘకాలం పాటు ఐద్వాలో పని చేశారు. ఆమె కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. 1981-86లో కృష్ణలంక 41వ డివిజన్ కార్పొరేటర్‌గా వెంకటేశ్వరరావు పని చేశారు. ఆ సమయంలో పార్టీ తరుపున డివిజన్ సమస్యలను కౌన్సిల్‌లో వెంకటేశ్వరరావు తన వాణిని వినిపించారు. స్పోర్ట్స్ కమిటీ చైర్మన్‌గా కూడా పని చేశారు. మంగళవారం వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, దోనేపూడి కాశీనాథ్, తులసీరావు, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాద్, కె.శ్రీదేవి, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ, సెంట్రల్ ఐద్వా నాయకులు కె సరోజ, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సాయంత్రం స్వర్గపురి శ్మశాన వాటికలో వెంకటేశ్వరరావు అంత్యక్రియలు ముగిశాయి.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవ భవనంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లయన్స్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. గవిర్నేని లలిత కుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో 60 మంది నిరుపేదలకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నగదును రికవరీ చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం దళిత, మత్స్య సహకార సంఘంలో గోల్ మాల్ అయిన డబ్బును రికవరీ చేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం సంఘంలోని సభ్యులు సంఘ కార్యాలయం ఎదుట ఆందోళన జరిపారు. సొసైటీ సభ్యులు మాట్లాడుతూ సొసైటీ లో చాలా అవినీతి జరిగిందని ఆరోపించారు. సొసైటీ లో మొత్తం 16 చెరువులు ఉంటే వాటిలో 1 చెరువు డబ్బులు మాత్రమే సభ్యులకి పంచుతున్నారని తెలిపారు. అదే మిటని అడిగితే మీకు చెప్పాల్సిన అవసరం లేదని ప్రెసిడెంట్ బత్తుల సురేష్ సమాధానం ఇస్తున్నారని వండిపడ్డారు. గత 5 సంవత్సరాల కాలం నుండి సొసైటీ లో అవకతవకలు జరుగుతున్నాయని, రూ. 70 లక్షలు పైగా అవినీతి జరిగిందని చెప్పారు. 5 టాటా ఏసీ వాహనాలు సొసైటీ తరుపున రాగా ప్రెసిడెంట్ తన సొంతంగా అమ్ముకున్నట్లు ఆరోపించారు. సురేష్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక సమయం లో కూడా దొంగ ఓట్లు సభ్యులను ఏర్పాటు చేసి ప్రెసిడెంట్‌గా ఎన్నికైయారని విమర్శించారు. సొసైటీ సభ్యులకి తెలియకుండా బత్తుల సురేష్ తన సొంత నిర్ణయాలు తీసుకుని తమను మోసం చేస్తున్నాడన్నారు. ఈ విషయమై కలక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. మత్స్య శాఖ అధికారి లెనిన్, సొసైటీ ప్రెసిడెంట్ సురేష్ కలిసి ఈ అవినీతికి పాల్పడ్డరని సొసైటీ సభ్యులు తెలిపారు.

ప్రయాణికుల మన్ననలు పొందాలి : ఆర్‌ఎం

మాట్లాడుతున్న ఆర్‌ఎం దానం

ప్రజాశక్తి-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రయాణికుల ఆనంద వారోత్సవాలలో భాగంగా గవర్నర్‌పేట-1, 2 డిపోల ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అదికారి ఎం యేసుదానం మాట్లాడుతూ...ప్రజల అవసరాలకనుగుణంగా మెరుగైన సేవలు అందించే దిశగా ప్రతి ఒక్క ఆర్‌టిసి ఉద్యోగి పని చేయాలన్నారు. బస్సుల కండీషన్, బస్సుల శుభ్రత, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించడం, మృదువైన సంభాషణ వారు కోరిన చోట బస్సులను ఆపడం, ఎక్కించుకోవడం , స్త్రీలు, పిల్లలు, వృద్దులు ప్రయాణ విషయాల్లో తగిన సహాయం చేయడం ద్వారా ప్రయాణికుల మన్ననలను పొందడం ద్వారా మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండు డిపోల మేనేజర్లు కె బసవయ్య, ఎవి రావు, ఆఫీసు సిబ్బంది, సూపర్‌వైజర్లు, కండెక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్స్ పాల్గొన్నారు.

బల్లలు బహూకరణ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామ పంచాయతీ శివారు రెడ్డికుంట గ్రామానికి చెందిన ఆకుల శేషయ్య జ్ఞాపకార్థం వారి మనవడు ఆకుల సూర్యకిరణ్ పదకొండు సిమెంట్ బల్లలను ఆరు వీధుల్లో వేయించారు. వారికి రెడ్డికుంట గ్రామానికి చెందిన పెద్దలు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

నందిగామలో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని విజయ టాకీస్ ఏరియాలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం'లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను -పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జయరామ్, ఎఇ ఫణి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగొచ్చే వరకూ ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం

ప్రభుత్వం దిగివచ్చి తమకు న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని విమానాశ్రయ విస్తరణ నిర్వాశితులు స్పష్టం చేశారు. గత 17 రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. పోరాట కమిటీ నాయకుడు తిరివీధి ఏసు రత్నం మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయి ఏడేళ్లు అవుతున్న ఇంతవరకు తమకు ఇల్లు కట్టించి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు అద్దె బకాయి ఇవ్వాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు మౌలిక సదుపాయాలు కల్పించి, పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు ఫ్రిజ్ వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఇమ్మడి వెంకటేశ్వరరావు, గుడారు రవికుమార్ అన్న క్యాంటీన్ నిర్వహణ నిమిత్తం ఫ్రిజ్‌ను శ్రీరాం చినబాబు ద్వారా మైనేని రాధకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా నరసింహారావు, గుమ్మా మధుసూదన్‌రావు, దర్శి విజయనసింహారావు, గుమ్మ వెంకటేష్, బుజ్జిబాబు, సుధాకర్, ఇమ్మడి శివ, నాగు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మందికి అన్న సంతర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి (బాలాలయము) ఆలయం నందు స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా దాదాపు వెయ్యి మంది పైగా యాత్రికులకు పెద్దరాజాగోపురం ఎదురుగా ఉన్న ప్రాంగణం నందు దేవస్థానం వారు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొని యాత్రికులు అన్న ప్రసాదం స్వయంగా వడ్డించారు.

ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం : వసంత

ప్రజాశక్తి-మైలవరం: సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాటే తనకు శిరోధార్యం అని ఎంఎల్ఏ వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ యూనివర్శిటీ పేరు మార్పు విషయంలో తన తండ్రి వసంత నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. ఆ వ్యాఖ్యలతో తనకు సంబంధంలేదని, ఆయన వ్యక్తిగత అభిప్రాయం అని అన్నారు. కొందరు కావాలనే సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మళ్లీ టికెట్ ఇస్తే పోటీ చేస్తానని, వేరొకరికి ఇచ్చినా సహకరిస్తానన్నారు. కొందరు తాను గతంలో మాట్లాడిన మాటలను వక్రీకరించి, విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ మంజుభార్గవి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఎన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం వలన ఐ.ఐ.టి లాంటి మంచి కళాశాలలో సీటు సాధించటానికి అవకాశం వుంటుందన్నారు. అందరూ ఒకేచోట కలసి వుండడం వలన డౌట్స్‌ని నివృత్తి చేసుకోవడటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.శివహరిప్రసాద్, ఎస్.ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

6న ఎపిఎన్‌జిఒ ఎన్నికలు

ప్రజాశక్తి-మైలవరం: ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ మైలవరం తాలూకా యూనిట్ ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన జరుగుతాయని అసోసియేషన్ మైలవరం తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.రఘుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ పదవి (1), సెక్రటరీ (1), ట్రెజరర్ (1), అసోసియేట్ ప్రెసిడెంట్ (1), సహాధ్యక్షులు (3), సహాయ కార్యదర్శి (3), మహిళా కార్యదర్శి (1) మొత్తం 11పోస్టులకు ఈ నెల 30వ తేదీన నామినేషన్లకు తుది గడువన్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ అభివృద్ధిపై పట్టణంలోని గాంధీ సెంటర్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం బుధవారం అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరగనుంది. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, రోడ్డు విస్తరణ, విగ్రహాల మార్పులపై పలు చర్చలు జరగనున్నట్లు సమాచారం.

కొణిజేటి రోశయ్యకు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని రోశయ్య నివాసంలో మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రోశయ్య కుమారుడు కొణిజేటి శివను పరామర్శించారు.

యనమలకుదురు వంతెన నిర్మాణం జరిగేనా?

టిడిపి నిరసన, పోలీసుల మోహరింపు

ప్రజాశక్తి-పెనమలూరు

యనమలకుదురులో దీర్ఘకాలికంగా ఉన్న వంతెన నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. దీంతో బ్రిటీషు కాలం నాడు నిర్మించిన లాకుల వంతెన మీద జ్రలు నిత్యం రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఈ వంతెన పరిమాణం తక్కువగా ఉండటంతో ఎదురుగా కారు లేదా ఆటో వచ్చినా అది వంతెన దాటే వరకు అవతలి వైపు వచ్చే వాహనాలు నిరీక్షించాలి. ఈ క్రమంలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. యనమలకుదురులోని డొంకరోడ్డులో గత నాలుగేళ్ళ నుండి నివాసాలు భారీగా విస్తరించాయి. ఇక్కడ నుండి నిత్యం ఆటోనగర్, విజయవాడ నగరానికి ఉద్యోగ రీత్యా వెళ్లే వారి సంఖ్య అధికం. వీరితో పాటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు నగరానికి వెళ్లాల్సివుంది. నిత్యం వేలాది మంది ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రభుత్వాలు మారినా పాలకులు, అధికారులు ఈ వంతెన మరమ్మతులకు నోచుకోవటం లేదు. లాకుల వంతెన స్థానంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన వంతెనను నిర్మించడానికి ముందుకు రావడం లేదు. దీంతో టీడీపీ మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ లు టీడీపీ శ్రేణులతో కలసి బుధవారం నిలిచిపోయిన వంతెన వద్ద నిరసన వ్యక్తం చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

అర్థాంతరంగా నిలిచిన పనులు:

2011 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదులుగా బందరు కాల్వపై లాకుల వంతెన సమీపంలో రెండు లైన్ల వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే సమయంలో ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న పార్థసారథి నాడు మంత్రిగా ఉన్నారు. ఆ తదనంతరం టీడీపీ అధికారంలోకి రాగానే అప్పటి స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వంతెన పనులు ప్రారంభించడానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. అంచనా వ్యయం పెరగడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చి టెండర్లను పిలిచి పనులు ప్రారంభించారు. దాదాపు 90 శాతం వరకు పనులు పూర్తయిన తరువాత ప్రభుత్వం మారడంతో పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. గత మూడేళ్ళుగా వంతెన నిర్మించాల్సిందేనని వామపక్షాలు, టీడీపీ నాయకులు ధర్నాలు, నిరసనలు చేస్తూనే ఉన్నా అధికారులు, పాలకుల నుండి మాత్రం ఎలాంటి స్పందన రావడంలేదు. వంతెన నిర్మాణ పనులు చేపట్టాల్సిందేనని అన్ని రాజకీయ పార్టీలు కలసి ఐక్య కార్యాచరణ కమిటీని నిర్మించారు. కమిటీ ఆధ్వర్యంలో ఐదు నెలల క్రితం డొంకరోడ్డులోని పార్థసారథి కళ్యాణమండపంలో స్థానిక ఎమ్మెల్యేతో సమావేశాన్ని నిర్వహించినా ఎలాంటి స్పందనా లేదు.

ట్రాఫిక్ సమస్యతో అల్లాడుతున్న ప్రజలు

ప్ర వ కా శ ం బ్యారేజీ నుండి బందరు కాల్వకు వచ్చే సాగు నీరు. యనమలకుదురు వద్ద అవనిగడ్డ, శ్రీకాకుళం, తోట్లవల్లూరు మీదుగా వెళ్ళే విధంగా మరొకటి పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, మచిలీపట్నం వెళ్ళే విధంగా బ్రిటీషు కాలంనాడు లాకులను నిర్మించారు. ఈ లాకుల ద్వారా ఆయా

వైసిపి నిరసన

ప్రాంతాలలో పండే పంటలకు సాగు నీటిని అందిస్తుంటారు. యనమలకుదురు నుండి నగరానికి రావడానికి బందరు కాల్వపై వంతెన లేకపోవడంతో ఈ లాకుల వంతెనపైనే రాకపోకలను సాగిస్తున్నారు. కాలక్రమేనా జనాభా సంఖ్య, వాహనాల రద్దీ పెరగడంతో నిత్యం ఈ వెంతన వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడి స్థానికులు నానా యాతన అనుభవిస్తున్నారు. విజయయవాడ నుండి పెదపులిపాకు వెళ్ళే ఆర్టీసీ సిటీ బస్సు సర్వీసు కూడా ఈ వంతెన మీదుగానె వెళ్ళాల్సి ఉంది. ఈ వంతెన నిర్మాణం పూర్తి చేస్తే దశాబ్దాలుగా ఎదుర్కుంటున్న ట్రాఫిక్ సమస్య నుండి తమకు విముక్తి లభిస్తుందని గ్రామస్థులు నిరీక్షిస్తున్నారు. దీనిపై అధికారులు, పాలకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

వంతెన దుస్థితి

మాట్లాడుతున్న తహశీల్దార్

మోపిదేవిలో బిఎల్ఒల సమావేశం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం బి ఎల్ ఓ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ నవీన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ఓటర్ల నమోదు, చనిపోయిన, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల ఓట్లు తొలగింపు, మండలంలో ఇతర ప్రాంతాలకు ఓట్లు బదలీ చేయటం, పోలింగ్ బూతుల నిర్వహణ, తదితర అంశాలపై బూత్ లెవెల్ అధికారులకు, పోలింగ్ బూత్ ల సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో పోలింగ్ బూత్ల అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి సునీత, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆర్టీసీ ప్రయాణికుల సంతోష వారోత్సవాల్లో భాగంగా ఉయ్యూరు డిపో పరిధిలో ప్రయాణికుల సూచనలు, సలహాల నిమిత్తం బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కెఎస్ఆర్కే ప్రసాద్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. 9959224796 సెల్ నంబరుకు ఫోన్ చేసి ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు తెలియచేయాలని పేర్కొన్నారు.

వర్షంతో వరి కోతలకు అంతరాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు

తుపాను నేపథ్యంలో వాతావరణంలో వచ్చిన మార్పులతో రెండురోజులుగా ఆకాశంలో మబ్బులు కమ్మి అడప

దడపా వర్షం కురుస్తున్న పరిస్థితుల్లో మండలంలో వరికోతలు, వ్యవసాయ పనులు నిలిచిపోయాయి. కష్టపడి పండించిన పంట ఇంటికొచ్చే సమయంలో అకాల వర్షాలు రైతులు ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. మండల పరిధిలో 24వేల ఎకరాలకు పైగా వరిసాగు చేసి కోతలకు సిద్ధమైన నేపథ్యంలో వర్షాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. రెండు రోజులుగా మబ్బులు కమ్మి వర్షపు జల్లులు పడుతుండగా వరికోతలు కేసేందుకు సిద్ధమైన వారు అర్ధాంతరంగా నిలిపివేశారు. వరిపంట కోతకు వచ్చిన సమయంలో వర్షాలకు కొన్ని చోట్ల పొలాల్లో నీరు పోక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా వర్షం గండం తప్పిపోతుందేమో అని రైతులు ఆశతో వాతావరణ శాఖ సూచనల కోసం ఎదురు చూస్తున్నారు.

మత్తు డాక్టర్ పోస్టులు మంజూరుపై హర్షం

గుడివాడ : స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు మత్తు డాక్టర్లను నియమించటం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిమితులైన ఇద్దరు మత్తు డాక్టర్లలో అలేఖ్య విధులకు హాజరయ్యారు. ఆమెను ఇందిరాదేవి అభినందిచారు.

పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి

రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బంటుమిల్లి మండలంలోని గుండాబత్తుల ఆంజనేయులు భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఈ సార్వా పంటలో ఎకరాకు 26 క్వింటాలు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటించటం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను కొనుగోలు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు 26 క్వింటాలుకే పరిమితం చేయటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల ఒక ఎకరాకు 30 నుండి 32 క్వింటాళ్ల వరకూ ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. ఎకరాకు 32 క్వింటాళ్ల వరకూ ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం ధాన్యం అమ్మిన రైతుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం బంటుమిల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరామ ప్రసాద్, లంకదాసుల అజయ్‌ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సమ్మెట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : జోగి

ప్రజాశక్తి-పెడన

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శంకుస్థాపనలు చేశారు. పెడన మున్సిపాలిటీ 1, 6, 8, 9 సచివాలయాల పరిధిలోని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు స్థానిక కౌన్సిలర్లు, ప్రజలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఇటీవల పెడన మున్సిపాలిటీలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి మంజూరు చేస్తున్న రూ.20 లక్షల నిధులతో పెడన మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రూ.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను విని ఊరుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులను మంజూరు చేస్తోందన్నారు.

బందరు పోర్టు నిర్మాణంపై అధికారులతో చర్చ

ఎడన మార్కెట్ యార్డు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మచిలీపట్నం పోర్టు అభివృద్ధి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భూసేకరణ, పోర్టు కనెక్ట విటీ రహదారులు, మ్యాప్ల పరిశీలన, నిర్మాణ పనులు తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ అంశంపై త్వరలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలసి చర్చించనున్నామని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారం రావాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపాలిటీ చైర్మన్ బళ్లా జ్ఞాన లింగ జోత్స్నారాణి, వైస్ చైర్మన్లు ఎండి ఖాజా,శ్రీమతి బైలపాటి జ్యోతి, ఆయా వార్డు కౌన్సిలర్లు, ముడా వీసీ శివ నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవికె. పల్లారావు, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, వర్క్ ఇన్ స్పెక్టర్ జి.మోహన్ రావు, కన్వీనర్ బండారు మల్లి, ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు బళ్లా గంగయ్య, కొసనం కరుణ కుమారి,రాహేతున్నిసా, అబ్దుల్ మాలిక్, పిచ్చుక సతీష్, మెట్ల గోపి, సిరివేళ్ళ జయేష్,కోమాట్ల అనిల్, ఉమ్మిటి తనూజ, సుబ్రహ్మణ్యం,కోడూరి శ్రీను,ముత్యాల మురళి, నల్ల నాగలక్ష్మి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న జోగి రమేష్

మహిళలపై దాడుల నివారణకు కమిటీలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలపై జరిగే వేధింపులు, లైంగిక దాడుల నుండి రక్షణ పొందే విధంగా ఇంటర్నల్ కంప్లియెంట్ కమిటీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు.కార్యాలయంలో లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013లో భాగంగా జిల్లా స్థాయి కొర్ కమిటీ సమావేశం కలెక్టర్ ఢిల్లీరావు అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్, స్వచ్ఛంధ సంస్థలు, సైకాలజిస్ట్, అడ్వకేట్ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసి మహిళలపై లైంగిక వేధింపులు, హత్యాచారాలనుండి రక్షించ వలసి ఉందన్నారు. దీనిలో భాగముగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వం చే గుర్తించబడిన, గుర్తించబడని సంస్థలలో అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ (ఇంటర్నల్ కంప్లియెంట్ కమిటీలు) ని ఏర్పాటు చేయాలని మహిళాభివద్ధి, శిశు సంక్షేమం శాఖ అధికారులను ఆదేశించారు. అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ నిరంతరం కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు , పాఠశాలల్లో అంబాసిడర్లను నియమించి సమస్యలు ఎదురైతే తక్షణమే ఆన్లైన్‌లో పిర్యాదు చేసే విధంగా నెల

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

రోజుల్లోగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో సైకాలజిస్ట్ లను కౌన్సిలర్లుగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమాజంలో మహిళలు నిత్యం అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని ముఖ్యంగా వారు ఎవరికి పిర్యాదు చేయాలనే దానిపై అవగాహనా లేకపోవడం గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి కళాశాలల్లోను రిసోర్స్ సెంటర్ లు,కంప్లియెంట్ బాక్స్ ఏర్పాటు చేయడం వల్ల వేధింపులకు పాల్పడే వారిలో భయంకలుగుతుందన్నారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వేధింపుల నుండి రక్షణ పొందే విధంగానూ చట్టాలపై అవగాహనా కల్పించాలన్నారు. కేర్ సెంటర్స్ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. సమావేశంలో నిర్ణయాల అమలును సమీక్షించే విధంగా 15 రోజుల్లో తిరిగి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ నుపుర్ అజయ్, డిసిపి వెంకట రత్నం, దిశా ఏసీపీ వివి నాయుడు, ఐసీడీస్ పిడి జి.ఉమాదేవి, మార్పు ట్రస్ట్ చైర్మన్ ఆర్. సూయజ్ , ఐసీడీస్ రిటైర్ పిడి కే.కష్ణ కుమారి , హైకోర్టు అడ్వకేట్ డి.అనుపమ , కేబిన్ కాలేజీ సైకాలజిస్ట్ , కళ్యాణి రెడ్డి, సైకాలజిస్ట్ టి.కష్ణ కుమారి, దిశా ఇన్ స్పెక్టర్ కే.వాసవి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్లకు చెందిన నంద్రు వీరయ్య విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు వారి కోడలు సరళ జ్ఞాపకార్ధం పేద మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. మంగళవారం హనుమాన్‌పేటలో జరిగిన కార్యక్రమంలో సొంత నిధులతో 33 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

శ్రీనిధి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-తిరువూరు: చెకుముకి జిల్లా స్థాయి పోటీలకు తమ విద్యార్థులు ఎపికైనట్లు స్థానిక శ్రీనిధి స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు. జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి జిల్లా పోటీల్లో అర్హత సాధించారని ఆయన చెప్పారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని గంపలగూడెం తహసిల్దార్ జి.బాలకృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని కనుమూరు, గొల్లపూడి, నెమలి, సచాలపాడు, అమ్మిరెడ్డిగూడెం, చిన్నకొమ్మెర తదితర ప్రాథమిక పరపతి సహకార సంఘాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైపీ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బి సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వేలం ద్వారా రూ.1.93 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలోని జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌కు మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.1.93 లక్షలకు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ రాజ్ అధికారులు తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారి పక్కన గల జిల్లా పరిషత్‌కు ఆరు షాపులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. నందిగామ డీఈ ఎం.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇన్చార్జి ఎంపీడీవో కె.బాలశంకరరావు షాపులకు వేలం నిర్వహించారు. వేలం పాటలో షాపులు దక్కించుకున్న వారి వివరాలను జిల్లా పరిషత్ సీఈఓకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

జెసికి టెలివిజన్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-నందిగామ: టెలీవిజన్ డే సందర్భంగా నందిగామ నియోజకవర్గ టెలీవిజన్ రంగంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు,వారి అసోషియేషన్ నాయకులు జెసిని కలిసి తమ సమస్యల పై మంగళవారం వినతి అందించారు. ఈ సందర్భంగా టీవి అండ్ రేడియో మెకానిక్ సంఘం నందిగామ అధ్యక్షులు యమ్.ఎ పాషా మాట్లాడుతూ ఏన్నో సంవత్సరాలుగా టివి, రేడియో రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. సంవత్సరానికి రూ.10 వేలు జీవనభృతి కల్పించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, బ్యాంక్ రుణ సౌకర్యం కల్పించాలని, అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం చింతలపాడు రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చింతలపాడు సొసైటీ అధ్యక్షులు జి.నారాయణరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోకుండా ఉండేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి గిట్టుబాటు ధర కలిస్తుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బండారు పద్మావతి,

గ్రామపంచాయితీ సర్పంచ్ చాట్ల దానయ్య, సొసైటీ సీఈఓ ఎం.వెంకటేశ్వరరావు, విఎఎ గొల్లమందల అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

25 మందికి సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

విశాఖపట్నంలో జరిగిన ప్రదానమంత్రి రోజ్‌గారి మేళా నందు విజయవాడ రైల్వే డివిజన్ నుండి 25 మంది అభ్యర్థులు పాల్గొన్నారని విజయవాడ డివిజన్ రైల్వే అధికారి ఎం.బి. మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రోజ్‌గారి మేళా నందు 25 మంది అభ్యర్థులకు పాల్గొన్నందుకు సర్టిఫికెట్లు అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం: పాఠశాలల్లో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ విధిగా పాటించాలని గంపలగూడెం ఎంపీడీవో వైపి రెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన మండలంలోని కనుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు చెరుకు భాస్కర్‌రెడ్డి, తహసిల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఏవో బి.సాయిశ్రీ, పాఠశాల హెచ్‌ఎం కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నాడునేడు పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

రూ.13 కోట్లతో జగ్గయ్యపేట అభివృద్ధి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్నిక కాబడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా మంగళవారం కౌన్సిలర్ సభ్యులందరికీ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో జగ్గయ్యపేట అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.13 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణం సుందరీకరణలో భాగంగా ఊర చెరువును ఆధునీకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హాఫీజున్నిసా, మున్సిపల్ కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ నాగిరెడ్డి మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని అనుములంక గ్రామ మాజీ సర్పంచ్ గౌరసాని నాగిరెడ్డి (75) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వైసిపి, టిడిపి, సిపిఎం నాయకులు నాగిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

నేడు, రేపు కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా ఆరో మహాసభ ఈ నెల 23, 24 తేదీల్లో పెనుగంచిపోలులో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి నటరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్ నుండి ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబుజగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలతో నివాళులర్పించిన అనంతరం సత్రాల సెంటర్లలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమోహన్ పాల్గొంటారని తెలిపారు.

మాట్లాడుతున్న నటరాజు

సామాజిక న్యాయం కోరుకుంటున్న ప్రజలు కూడా ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఇన్ఫెక్షన్ల నివారణకు డెటాల్ యాంటీసెప్టిక్ క్రీమ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

స్వల్ప గాయాలు, కోతలు వంటి వల్ల కలిగే ఇన్ఫెక్షన్లను నివారించేందుకు డెటాల్ యాంటీసెప్టిక్ క్రీమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని సంస్థ రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ డి.గాంధీ తెలిపారు. నగరంలోని సంస్థ ప్రాంతీయ కార్యాలయం నందు డెటాల్ క్రీమ్ ఫస్ట్ ఎయిడ్‌గా ఏవిధంగా ఉపయోగించవచ్చునో అవగాహన కల్పించారు. క్రిముల బారి నుండి రక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్ఫెక్షన్లను నివారించడంతో పాటుగా, వివిధ రకాలైన చిన్న కొతలు, గాయాలకు ప్రథమ చికిత్సను అందించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. అన్ని డ్రగ్ స్టోర్లు, ఫార్మశీలలో లభిస్తుందన్నారు. క్రిములను రూపుమాపేందుకుగాను తమ సంస్థ ఎప్పటికపుడు నూతన ఉత్పత్తులను అందిస్తుందన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి: జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో జి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెదపారుపూడి, వెంట్రప్రగడ తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపారుపూడి వైఎస్ఆర్ కాలనీలో ఇంటి నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఆయన దర్శించి ఆ ఇంటి యజమానులను, అందుకు సహకరించిన గృహ నిర్మాణ శాఖ అధికారులను అభినందించారు. గ్రామాల్లోని అన్ని లే

ఇళ్లను పరిశీలిస్తున్న సిఇఒ జి.శ్రీనివాసరావు

అవుట్లను అందంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ ఏఈ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, సాగర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

భారతమ్మకు అంబటి, పేర్ని నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ సభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాతృమూర్తి సింహాద్రి భారతమ్మ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నిర్వహించారు. రమేష్ బాబుఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భారతమ్మకు జలవనుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), జిల్లా ఎస్పీ పి.జాషువా ఘనంగా నివాళులర్పించారు. అవనిగడ్డలోని పారిశుద్ధ్య కార్మికులు 34 మందికి నూతన దుస్తులను ఎమ్మెల్యే సతీమణి కెప్టెన్

నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, పేర్ని నాని

లక్ష్మి, సింహాద్రి వికాస్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భారతమ్మకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఇ చైర్మన్ వంక రవీంద్రనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు భారతమ్మకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

డాక్టర్ కెకె ఆర్స్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ : ఈ నెల 20న విజయవాడలో జరిగిన గ్లోబల్ చెస్ ఆకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రోపెడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ డా॥ కె.కె ఆర్స్ గౌతమ్ విద్యార్థులు పలు విభాగలలో పలు బహుమతుల సాధించడం అభినందనీయమాని పాఠశాల ప్రిన్సిపల్స్ ఎం.సత్యరామ్, జ్యోతిలు తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో అయన మాట్లాడుతూ చెస్‌లో అండర్ 16విభాగంలో జె.ధన్‌రాజ్ ప్రధమ, ఎన్.సి సునీల్‌రెడ్డి ద్వితీయ, పి.స్వరాంకిత్ తృతీయస్థానంలో నిలవడం అభినందనీమన్నారు. ఓపెన్ విభాగంలో ఎం.దివీన్, వి.శరత్‌తేజ, ఎల్.లలిత్‌సాయి, కె.చైత్రకృష్ణలు బహుమతులు సాధించడ గొప్ప విషయమన్నారు. ఈకార్యర్కమంలో కోచ్ వి.స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నాపై గెలువు చూద్దాం : కొడాలికి రావి సవాల్

సమావేశంలో మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ అసెంబ్లీ స్థానం నుంచి తాను ఎన్నికల్లో పోటీచేస్తాననీ, దమ్ముంటే తనపై పోటీచేసి గెలవాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు సవాల్ విసిరారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా కొడాలి నాని ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు, ఇతర ఏ నాయకుడి వచ్చినా గెలుపు నాదేనని కొడాలి నాని అంటున్నారన్నారు. ఆయన దమ్ము, ధైర్యం ఉంటే తనపై పోటీచేసి గెలుపొందాలని కోరారు. కొడాలి నాని అపోలో ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నారన్నారు. ఆ తర్వాత ఆయన మాటలు చూస్తుంటే ఆయనకు కిడ్నీతో పాటు మైండ్ కూడా పోయినట్లుగా ఉందన్నారు. రాజకీయాల్లోకి రాకముందు నానికి ఉన్న ఆస్తి ఏమిటో, వచ్చిన తర్వాత ఇప్పుడు రూ.5000 కోట్లు ఎలా సంపాదించాడో వెల్లడించాలని కోరారు. ఎన్ఎఆర్ వచ్చి టిడిపికి అనుకూలంగా పనిచేస్తే ఆయనకు తప్పు ఏమి కనిపిస్తోందో అర్థం కావటం లేదన్నారు. గుడివాడలో శివుని రథ పేరుతో మట్టి, ఇసుకను అక్రమంగా అమ్ముకుంటున్నారన్నారు. 20 సంవత్సరాలుగా కొడాలి నాని వల్ల కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఆయన గెలుపుకోసం పనిచేసి ఆర్థికంగా చితకిపోయి ఆత్మహత్యలు చేసుకున్న వారు కూడా ఉన్నారన్నారు. డైవర్‌తో గంజాయి వ్యాపారం చేయించారన్నారు. మంత్రి పదవి ఇస్తే క్యాసినో, పేకాట క్లబ్ తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓటుకి రూ.10వేలు ఇచ్చి గెలవాలని కొడాలి నాని అనుకుంటున్నారన్నారు. తాను కష్ట పడిన సొమ్ముతోనే పోటీచేయటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అక్రమ సంపాదనతో పోటీ చేయలేమన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, తెలుగు యువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు జెబీన్, నాగరాజు, ఆర్నేపల్లి పాండు, ముళ్ళపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన శ్రమతోనే విజయం

పజాశక్తి-గన్నవరం

మెదడుకు పదును పెట్టి ప్రపంచాన్ని చదవగలిగితే.. నీకంటే తోపు ఎవడు ఉండరు.. ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించి నడక సాగిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లడం సులభం అవుతుందని ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ వెంగల జగదీష్ అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వికేఆర్ కళాశాలలో మంగళవారం 'సక్సెస్ మీ గుప్పెట్లో'. అంశంపై సెమినార్ జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ వెంగల జగదీష్ మాట్లాడుతూ విద్యార్థి 15 నుంచి 25 సంవత్సరాల మధ్యలో మాత్రమే కష్టపడి చదివ గలడని చెప్పారు. ఇంగ్లీషులో మాట్లాడినంత మాత్రాన కమ్యూనికేషన్ స్కిల్ ఉన్నట్లు కాదన్నారు. మనకు తెలిసిన విషయాన్ని ఎదుటివారికి స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పగలిగితే అదే నిజమైన కమ్యూనికేషన్ స్కిల్ అవుతుందని విశదీకరించారు. విద్యార్థి దశలో మీరు చేయాల్సిన మూడు విషయాలను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఒకటి కులం గురించి మర్చిపోవాలనీ, సినిమాలను ఫాలో కాకూడదని, మొబైల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.తొలుత జగదీష్ ను కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు కలిసి దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. కళాశాలకు సంబంధించిన మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, విజయ భాస్కర్, ఐఐటి ఉద్యోగి రాహుల్ పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న వెంగల శ్రీనివాస్

కారుందని పథకాలు ఆపితే ఎలా?

ఉంగుటూరు మండలంలో వంశీని ప్రశ్నించిన మహిళ

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వల్లభనేని వంశీమోహన్

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలోని సాయిరాం నగర్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకిఓ మహిళ నుంచి విచిత్రమైన పరిస్థితి ఎదురైంది. మా అబ్బాయికి కారు ఉందని పథకాలు నిలుపుదల చేశారని ఓ మహిళ ఎమ్మెల్యే కి చెప్పింది. ఆయన స్పందిస్తూ ఏ ప్రభుత్వమైనా కొన్ని నిబంధనలు పెడుతుందా.. కారు ఉన్న వాళ్ళకి పథకాలు ఇవ్వకూడదని ప్రభుత్వ నిర్ణయం అని ఆమెకు చెప్పారు. అయితే రేపు ఓటు కూడా అడగరా.. అంటూ ఆమె అనడంతో ఎమ్మెల్యే నవ్వుతూ వేరే ఇంటికి వెళ్లిపోయారు. ఈ విధంగా కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చాయని, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని, ఇతర సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలు ఆగుతున్నాయని కొంతమంది వద్దులు వంశీ వద్ద వాపోయారు. వారిని సముదాయిస్తూ.. సొంత డబ్బులు ఇస్తూ వంశీ నడక సాగించారు. రాంనగర్, రాయ నగర్‌లో కొంత భాగం ఏరియాలో వంశీ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ తో పాటు తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజల నుండి సానుకూలమైన స్పందన లభించింది. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆగిన వారికి సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం ఉపసర్పంచ్ పాలడుగు నాని, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పట్టణ అధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ఎన్‌డిఆర్ఎఫ్. నిమిత్తం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు మంగళవారం కలక్టర్ రంజిత్ బాషాకు

కలెక్టర్‌తో మాట్లాడుతున్న లక్ష్మణరావు

వినతి పత్రం అందజేశారు. గన్నవరం మండలం మాదలవారిగూడెం గ్రామానికి చెందిన రెవెన్యూ పరిధిలోని కొండపావులూరులో ఎన్‌డిఆర్ఎఫ్ నిమిత్తం ఆర్ఎస్‌నం.6లో 2016-17లో రైతుల నుండి భూములు తీసుకున్నారని గుర్తుచేశారు. ఆ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చారన్నారు. కానీ నష్ట పరిహారం పొందకుండా 4గురు రైతులు మిగిలిపోయారని గుర్తు చేశారు. దీని నిమిత్తమై కలక్టర్ కార్యాలయం నుండి 2021 డిసెంబరు నెలలో ఆర్థికశాఖకు లెటర్ పంపినా ఇంతవరకు ఆ శాఖకు లెటర్ అందలేదన్నారు. మరోసారి ఆ లెటర్‌ను రెవెన్యూశాఖకు పంపించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలసిన వారిలో ఆ గ్రామ రైతులు ఉన్నారు.

విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ జీవావత్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాగంగా వ్యాసరచన, వక్తిత్వం, క్విజ్, దేశభక్తి, చిత్రలేఖనం తదితర పోటీల్లో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం

విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ ప్రతిభ కనబర్చారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్వభారతీ ఇంగ్లీషు మీడియంలో విద్యార్థులను అభినందించారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యాలయ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్తజాన్ని కల్గించే ఇలాంటి పోటీలు శారీరక, మానసిక పెరుగుదలకు దోహద పడతాయన్నారు. విదార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి, ఎయిడ్స్ నివారణపై సదస్సు

ప్రజాశక్తి-కోడూరు

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్‌నియంత్రణ, చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీం వారి సంయుక్త ఆధ్వర్యంలో కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో గ్రామస్తులు, హెచ్‌ఐవి, ఎయిడ్స్, టిబిపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ నవషిన్ మాట్లాడుతూ హెచ్‌ఐవి సోకిన వ్యక్తిని చులకనగా చూడొద్దని కోరారు. హెచ్‌ఐవి ఉన్న వ్యక్తి ఎఆర్‌టి మందులు వాడి వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ నాగార్జున, డాక్టర్ చంద్ర హాసిని, డి.పద్మ, ఎ.ధనలక్ష్మి, బడుగు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులపై స్పెషల్ డ్రైవ్

పాఠశాలలో ట్యాప్‌లను పరిశీలిస్తున్న

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పాఠశాల నిర్వహణ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించేందుకు జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని పటమట కోనేరు బసవయ్య చౌదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం రూ.60 వేల పాఠశాల నిర్వహణ నిధులతో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. నాణ్యత, నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, లెక్కలకు సంబంధించిన పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని తెలుగు పదాలను బోర్డుపై రాయాలని కలెక్టర్ విద్యార్థులను అడగగా, వారు రాసిన తీరుపై అసంతృప్తి చెందారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 341 ప్రభుత్వ పాఠశాలల్లో యంపిడివోలు, తహశీల్దార్లు, విద్యాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఇవో సివి రేణుక, పాఠశాల హెచ్‌యం కె.ఏ ప్రేమ్‌సాగర్ ఉన్నారు.

రామగోపాల్ ధర్మసత్రంలో దీపోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : కార్తీక మాసం సందర్భంగా వించిపేట శ్రీ రామగోపాల్ ధర్మ సత్రంలో మంగళవారం దీపోత్సవం నిర్వహించారు. అర్చకులు మాగేటి రామకష్ణశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఐజేయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, లయన్ వై.రంగారావు, ఆలయ మేనేజర్ నవీన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఆన 2022 వ సం. నవంబరు నెల 22 వ తారీఖున నా క్లయింటు కృష్ణాజిల్లా, విజయవాడ పట్టణ కాపురస్తులు అయినటువంటి **శ్రీ బెల్లంకొండ. చిన వీరభద్రయ్య** గారి కుమారుడు **రఘునాధస్వామి** గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింటు దిగువ షెడ్యూలాస్థిని ది.13.12.2017న శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నాళం.వెంకట చలపతిరావు గారి వద్ద క్రయ దస్తావేజునెం.13343/2017 ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు నాళం.వెంకట చలపతిరావు గారు ది.29.10.2014 న శ్రీమతి ముదిగంటి.అనంత పద్మస్వామి గారి శ్రీమతి గారైన సులోచనగారి వద్ద క్రయ దస్తావేజునెం.12457/2014 ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు ముదిగంటి.సులోచన గారు ది.28.11.2012 న వావిలాల.వెంకట సీతారామ శాస్త్రి గారి శ్రీమతి గారైన వావిలాల.శారద గారి వద్ద క్రయ దస్తావేజు నెం.7312/2012 ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు దస్తావేజు ఆస్థికి సంబంధించి ది.05.03.1943 న శ్రీ వావిలాల.సుబ్రహ్మణ్య సోమయాజులు గారి పేరు మీద కొనుగోలు చేసినట్టి విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన లింకు ఒరిజినల్ దస్తావేజు నెం.743/1943 న్నూ మరియూ సదరు వావిలాల.సుబ్రహ్మణ్య సోమయాజులు గారు ది.06.09.1980వ తేదీన వ్రాయించి యిచ్చిన ఒరిజినల్ వీలునామా యిచ్చినట్లు రిజిష్ట్రీ చేయించియున్నారు. కానీ సదరు దస్తావేజులను నా క్లయింటు విక్రయదారుల యొక్క విక్రయదారు అయినటువంటి ముదిగంటి. సులోచనగారికి ఇచ్చి యుండలేదు. ఇట్టి స్థితిలో నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలాస్థిపై ఋణము పొందు నిమిత్తము బ్యాంకులను సంప్రదించుచున్నారు. కావునా సదరు దస్తావేజులను ఉపయోగించి ఈ దిగువ షెడ్యూలాస్థిని ఎవరికైనా అమ్మచూపిన యెడల లేదా తనఖా వగైరా చేయుట కానీ చేసిన యెడల నా క్లయింటును బైండు చేయజాలవు. కనుక ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థి కి సంబంధించి కానీ, నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలాస్థిపై పొందు ఋణము యొక్క లావాదేవిపై కాని ఎవరికైనా ఎట్టి క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవనిన్నీ మరియూ ఈ ఆస్థిని నిష్వేచీగా భావింతురని యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, సత్యనారాయణపురం కొమ్మూరి వారి వీధి మరియూ వందనపు వారి వీధి కార్నర్‌లో గల రీ.సర్వే.నెం.118/5, మునిసిపల్ వార్డు నెం.13, డోర్ నెం.23-6-9 గా గల చ.గ. 87.0 లు లేక చ.మీ. 72.74 లు ఆర్.సి.సి. బిల్డింగ్ కు హద్దులు: **తూర్పు:** కొమ్మూరు వారి వీధిగా పిలవబడుచున్న మునిసిపల్ రోడ్డు, **దక్షిణం:** వందనపు వారి వీధిగా పిలవబడుచున్న మునిసిపల్ రోడ్డు, **పడమర:** రాగాశెట్టి.వెంకట పూర్ణచంద్రరావు గారి ఆస్థి, **ఉత్తరం:** ధారా.నాగ సత్య వెంకట రమణ గుప్తా గారి ఆస్థి - యీ హద్దుల మధ్య చ.గ. 87.0 లు లేక చ.మీ. 72.74 లు ఆర్.సి.సి. బిల్డింగ్ మరియూ అందలి యావత్తు వినియోగపు హక్కులతో సహా.

తేది. 22-11-2022
స్థలము: విజయవాడ

సి.యస్.యస్.ఆర్ వేణుగోపాల్-అడ్వకేట్,
26-20-15, 2వ అంతస్తు, స్వామీ వీధి,
గాంధీనగర్, విజయవాడ-520003.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 60/2019
(Old GDV E.P. No. 50/2017)
O.S. No. 1873/2014 of VII Addl. SCJC:VJA

Between:
మన్యం కనకవల్లి భర్త నారాయణ ప్రసాద్, నివాసం: ఫ్లాట్ నం. 2-ఎ, 4వ అంతస్తు, రామచంద్ర కాంప్లెక్స్, పెద్దిబోట్ల వారి వీధి, గవర్నరు పేట, విజయవాడ. **...Decree Holder**

and

1. పమ్మి పద్మావతి (died)
2. దేవరకొండ శ్రావణి తల్లి పమ్మి పద్మావతి, పంప్లాయి, కేరాఫ్ పమ్మి ప్రత్యూష, డెంటల్ డాక్టర్, కిమ్స్ హాస్పిటల్, మినిస్టర్స్ రోడ్డు, సికింద్రాబాద్ మరియు ప్రస్తుత నివాసం: 54-19-57E/201, ఫ్లాట్ నం. 302, ఎల్.ఐ.సి. కాలనీ, జె.పి.నగర్, సాయి నిలయ అపార్ట్‌మెంట్స్, విజయవాడ-520008. **...Jedgement Debtors**

వేలం తేది: 19.12.2022

పై నంబరు దావాలో పాస్ కాబడిన డిక్రి బాకిని రాబట్టుకొనుటకై, సదరు డిక్రి బాకి మరియు ఖర్చులు వగైరాలపై 2వ JDR నుండి వసూలు చేసుకొనుటకై E.P. No. 50/2017ను గౌ॥ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గుడివాడ వారి కోర్టులో దాఖలు కాబడి తదుపరి గౌ॥ గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుకు ట్రాన్స్‌ఫర్ అయి ప్రస్తుతం E.P. No. 60/2019 నంబరుగా కాబడి పై డిక్రి బాకి క్రింద 2వ JDR తాలూకు క్రింద పేర్కొన్న వేలం కావాలసియున్న స్థిరాస్థి వివరము

షెడ్యూలు:

కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, కొండపావులూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కొండపావులూరు గ్రామ తాలూకు గ్రామ రీ.సర్వే నం. 323/4 రు దాఖలా 0.65 సెంట్లు, రీ. సర్వే నం. 323/1 రు దాఖలా 0.42 సెంట్లు, వెరిశి ఎ. 1.07 సెంట్లు లేక 5175.88 చ.గ.లు ప్లాట్ నెం. 37 దాఖలా 311.11లలో ఉత్తరం వైపు 200 చ.గ.ల స్థిరాస్తి శేరి మెరక భూమికి హద్దులు:
తూర్పు: ప్లాన్ దాఖలా 20 అడుగుల వెడల్పు రోడ్డు, 45-0 అడుగులు
దక్షిణం: ప్లాట్ దాఖలా ప్లాట్ నం. 37 రు దాఖలా భాగం ఆస్తి, 40-0 అడుగులు
పడమర: ఇతరుల ఆస్తి, 45-00 అడుగులు.
ఉత్తరం: ప్లాన్ దాఖలా 20 అడుగుల వెడల్పు రోడ్డు, 40-0 అడుగులు.
పై నాలుగు హద్దుల మధ్య 200 చ.గ.లు లేక చ॥మీ॥ల 167.226 ర్లు శేరి మెరక భూమి స్థలం అందలి యూజ్‌మెంట్ హక్కులతో సహా.

షెడ్యూలు ఆస్తి గల గన్నవరం ఎస్ఆర్ఓ నుండి షెడ్యూలు ఆస్తికి E.C. తేది: 01.01.1991 నుండి తేది: 18.12.2020 వరకు తీసుకొనగా E.C.లో 7 ఎంట్రీలు కలవు. 1వ ఎంట్రీ ప్రకారం చనిపోయిన 1వ JDR తేది: 03.05.2011న సరేపల్లి శ్రీనివాసరావు & ఇతరుల వద్ద ప్రస్తుత E.P.పై షెడ్యూలు ఆస్తిని క్రయదస్తావేజు నం. 3324/2011 ద్వారా కొనుగోలు చేసి, ఆమె తదనంతరము ఆమె కుమార్తె, 2వ JDR యొక్క స్వాధీన హక్కు భుక్తములలో ఉండియున్నది. సదరు షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి తదుపరి లావాదేవీలు ఉండి యుండలేదు. కావున వేలమునకు ఆక్షేపణలు ఏమియులేవు.
D.H.R. విలువ రూ. 2,00,000/-లు అమ్మిన (F.A.) విలువ: రూ. 4,70,000/-లు. కావున పై పేర్కొన్న 2వ JDR తాలూకు E.P. షెడ్యూలు ఆస్తిని ఎవరైన పాడుకోన దలచినది తేది: 19.12.2022వ తేదీన ఉ. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై సదరు E.P.లో శ్రీ కోర్టు వారి నియమనిబంధనలకు లోబడి, సదరు పై కోర్టు వారు నిర్వహించు వేలములో పాల్గొని పాట పాడు కొనవచ్చును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులనుసరించి)

గన్నవరం
19.11.2022

(D. Badari Nadh)
Advocate
Gannavaram, Krishna District-521101,
A.P. Cell: 9440778676

బిసిలంతా జగన్ వెంటే : మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : టిడిపి అధినేత చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా బిసిలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటారని రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార శాఖల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం సంక్షేమ పథకాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా బిసిలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. బిసిలను టిడిపి కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేస్తే...జగన్ ప్రభుత్వం 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, 'నవరత్నాల' వైస్ చైర్మన్ నారాయణమూర్తి, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి జి విజయలక్ష్మి పాల్గొన్నారు.

'గ్రీన్‌టెక్' నుండి దుర్వాసన

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు కాలుష్యం వెదజల్లే గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించి తమ ప్రాణాలను కాపాడాలని కోరుతూ ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఎంపిడిఒ వెంట విఆర్ఒ వెంకటరత్నం, గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సిహెచ్.వి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

తలుపులు మూసి పాఠాలు బోధించాం

పాఠశాల హెచ్‌ఎం రమణ

ఫ్యాక్టరీ నుండి రోజూ దుర్వాసన వస్తోంది. మంగళవారం మరింత ఎక్కువగా ఫ్యాక్టరీ నుండి వాసన రావడంతో విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. దీంతో పాఠశాలలోని తరగతి గదుల తలుపులు మూసి పాఠాలు బోధించాం.

తక్షణమే మూసివేయాలి

సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి

గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించాలని మూడేళ్లుగా గ్రామ ప్రజలు వివిధ రూపాల్లో ఎన్నో పోరాటాలు చేసినా ఫలితంలేకుండా పోయిందని, తాజాగా విద్యార్థులు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే అప్పుడు స్పందించడం కాకుండా తక్షణమే ఫ్యాక్టరీని ఇక్కడి నుండి తీసివేయాలన్నారు. విద్యార్థులు, మూడు గ్రామాల ప్రజల ప్రాణాలను ప్రాణంగా పెట్టడం సరికాదన్నారు. ప్రజల ప్రాణాలు కన్నా ఫ్యాక్టరీ లాభాలే మిన్నగా ప్రభుత్వం, అధికారులు ఆలోచించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఫ్యాక్టరీని తీసివేయకపోతే ప్రజలందరినీ కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం, షేక్ మేరా సాహెబ్, టిడిపి గ్రామ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ జానీ, మస్తాన్ వలీ, బడేమియా, వైసిపి గ్రామ అధ్యక్షులు డి.కమలేష్ పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ వెలువడుతున్న దురాసనతో విద్యార్థులు, ప్రజలు అనారోగ్యం పాలవుతున్న విషయాన్ని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై గత కొంతకాలంగా ప్రజలు నిరంతరం వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారని, ఈసమస్యను తమ దష్టికి కూడా తీసుకువచ్చారని గుర్తుచేశారు. తక్షణం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ పరిజ్ఞానానికి సైన్స్ ఎగ్జిబిషన్లు

అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సరికొత్త ఆలోచనలతో సైన్స్ ఎగ్జిబిషన్లలో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. సైన్స్ అండ్ టెక్నలజీపై ఆసక్తిని పెంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు రూపొందించిన హ్యాండ్‌మేడ్, మైక్రోస్కోప్, ఫైబర్ రూట్ సిస్టమ్, టాప్ రూట్ సిస్టమ్, మ్యాజిక్ నీడిల్, వాటర్ సేవర్, సైర్చింగ్ రోబో, స్మార్టు ఎయిర్‌కూలర్, ఎలక్ట్రానిక్ వెయిట్ లిఫ్టర్, త్రిడి ప్రింటర్‌లను తిలకించి విద్యార్థుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన పదో తరగతి విద్యార్థుల విద్యాప్రణామాలను పరిశీలించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల ఆవరణంలో ఆకుకూరలు, కూరగాయల మొక్కలను నాటి సంరక్షించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఇవో సివి రేణుక, యంపిడివో భార్గవి, యంఇవో వెంకటరత్నం, జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్, స్థానిక సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు, ప్రధానోపాధ్యాయుడు యం కమలకరావు, సైన్స్ టీచర్లు శ్యామెల్, డివి రమణమ్మ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కె.మురళీమోహన్ పాల్గొన్నారు.

BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS::GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE.No.14/2022

Between:
M/s Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep by its Manager/Foreman ...Disputant
Vs
Galla Saraswathi and 5 Others ...Opponents

To,
Opp-2 Mr.Ravi Srinivasulu
S/o Prasadarao, A/a.55 Yrs.
R/o Flat No.1404, KVNM Estates, Block No.A, Kamayathopu, Kanuru, Vijayawada, Krishna District.

Please take notice that the above Dispute is Filed against Opponent No.2 of you and 5 others for Recovery of Claim Amount and the same is posted on 13-12-2022 for the Appearance of you Before the Hon□ble Deputy Registrar of chits, Guntur at 2-00pm. If you fail on that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)

M/s.Chalapathi Chit Fund (P) Ltd., Guntur
Rep by its Branch Manager.

మహారాజశ్రీ నందిగామ కృష్ణాజిల్లా 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP 56/2022

Between:-
గాలం శివకుమారి వగైరాలు ...పిటిషనర్స్
మరియు
కంచేటి రమేష్ ...రెస్పాండెంట్

పై నెంబరు GWOP 56/2022 పిటిషనర్స్ తాలుక ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిని మైనర్లు తరపున అమ్మి వారి తదుపరి చదువుల నిమిత్తం ఖర్చు చేయుటకు అమ్ముకొనుటకు శ్రీ నందిగామ కృష్ణాజిల్లా 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు దాఖల ఆస్థిని అమ్ముటకు ఎవరికైన ఏవిధమైన అభ్యంతరం ఉన్నచో వారు ది.2-12-2022వ తేది ఉదయం గం.10.30 ని.లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హాజరై ఆక్షేపణలు తెలియ జేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

షెడ్యూలు ఆస్తి: కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామం పంచాయతీ లిమిట్స్ సర్వే నెంబరు 66.2 సిలో య.1.52 సెంట్ల శేరి మెరక భూమి .
హద్దులు: తూర్పు:గాలం రోశయ్య గారి భూమి
దక్షిణం: డొంక పడమర: గాలం రోశయ్య గారి భూమి ఉత్తరం: తోట ధర్మయ్య గారి భూమి
వాయిదా తేది:2-12-2022

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

దర్శి అర్జున,
పిటీషనర్స్ న్యాయవాది, నందిగామ

IN THE COURT OF THE MVACT CUM XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
O.P.No. : 650 of 2018

Between:
P.Baburao **...Petitioner**

AND

Vijayawada Municipal Corporation
And others **...Respondents**

To,
K.Veeraiah, S/o. Venkateswar Rao,
Aged major, occ. Driver,
R/o. Thummalapalem,
Vijayawada, Krishna Dist - 520 001.

please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name P.Manoj in a motor vehicle accident which occurred on 15-02-2018 under the limits of P.S. Vijayawada city II town.

The above case is posted to .28-11-2022 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioner
Flat No.212, Jamuna Towers,
Opp: Yashoda Hospital,
Malakpet, Hyderabad-36.

IN THE COURT OF THE MACT CUM XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.NO 1490 OF 2021

Between:
K KRISHANA, S/o. K SATHAIAH, Aged 54 Years, Occ: Private Job, R/o. H No. 17-4-657, Saidabad. Hyderabad. ....Petitioner

AND

M PRASAD & OTHERS ....Respondents

To,
1. M. PRASAD & OTHERES
Aged Major, Occ: Bus Driver Go Tour & Travels, R/o. 1-223/1, Sai Siddartha Nivas, Sai Nagar, Poranki, Penamaluru, Krishna Dist AP. R1

2. M/s. Go Tours & Travels & Holidays. Flat No 104, Sai Nagar, Poranki, Penmaluru, Krishna Dist.. AP R2

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to **30-11-2022** for your appearance, you are required to appear before Hon'ble Court at **10: 30** am on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S. No. 143 of 2018

Between :
Padmata Venkeswara Rao .... Plaintiff

AND

Jampana Vamsi Krishna ....Defendant

To,
Jampana Vamsi Krishna, S/o. Ramu, age about 36 years, Occ: Business, R/o. Allinagaram Village, Lingala (post), Mandavalli Mandal, Krishna District. Andhra Pradesh - 521325

Please take notice that the above named plaintiff filed the above said suit for recovery of money against you and the above said suit is posted for 30.11.2022 for your appearance as such you are hereby directed to appear before the above said Hon'ble Court on **30.11.2022** at **10.30** a.m. either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

(BY ORDER OF THE COURT)

M/S. J. RAMA KRISHNA,
A. Hussain, Paramjith Singh,
Advocates
H.No. 48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal Circle and Mandal, GHMC, Medchal District.
Ph.: 9440168144

మోపిదేవిలో లక్ష దీపోత్సవం

మోపిదేవిలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీ స్వామివారికి లక్ష బిల్వార్చన, లక్ష దీపోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు, రుత్విజులు మంగళవారం శ్రీ స్వామివారికి లక్ష బిల్వార్చన పూజలు సాస్త్రోక్తంగా నిర్వహించారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు నవుడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, కొమ్మూరుఫణి కుమార్ శర్మ, ఆలయ అర్చకులు సతీష్ శర్మ, ఫణి శర్మ, వెంకటేశ్వరరావు శర్మ, మరియు అర్చకులు పాల్గొని సాస్త్రోక్తం గా నిర్వహించారు. అనంతరం ఆలయంలో లక్షద్వీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ రవళి దంపతులు దీపోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ సూర్య చక్రధరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఎస్ వి ఎల్ క్రాంతి విద్యాసంస్థల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు, కోసూరి వారి పాలెం ఎంపిటిసి సభ్యులు ననకావెంకట రాజేష్ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు కోసూరు శివ నాగమల్లేశ్వరరావు, ఆలయ సూపరింటెండెంట్ బి.సత్యనారాయణ, ఆలయ అధికారులు టి.చెన్న కేశవ, టి.రామకృష్ణ, ఎస్ అర్జునరావు, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం పంచ హారతులు నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరులో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా షాపులపై దాడులు నిర్వహించి ప్రజలకు 75 మైక్రాన్స్ కంటే తక్కువ ఉన్న పాలిథిన్ కవర్లు, గ్లాసులు స్వాధీన పరచుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు మగళవారం తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాల మేర వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏజీఅండ్ఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఐదు టీములుగా ఏర్పడి పట్టణంలో రెండురోజులుగా షాపులపై దాడులు చేసి 66 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనపరుచుకుని వ్యాపారులను హెచ్చరించామని తెలిపారు. అదేవిదంగా ప్లాస్టిక్ వినియోగం పై అనర్థాలు తెలియజేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ కోసం తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎయిడ్స్‌పై కళారూపాల ప్రదర్శన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ కోర్టు సెంటర్లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు హెచ్ఐవి-ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా రాష్ట్ర

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కళాభారతి బిల్లపాడు వీధి నాటక బృందం ద్వారా కళాకారుల పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో ఐసిటిసి సెంటర్స్, ఎఆర్టి కేంద్రాలు, క్షయ వ్యాధి నివారణ కుష్ఠ వ్యాధి నివారణ హెచ్ఐవి 2017 యాక్ట్ తదితర ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి ఈవో తోట శ్రీనివాసరావు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కళాభారతి బిల్లపాడు బృంద సభ్యులు ఎం.ప్రశాంత్ కుమార్, ఎం.రాము, దేవి ప్రసాద్, వై.వీరయ్య, వై.కుమార్, వి.రాజేష్ పాల్గొన్నారు. కళారూపాల ద్వారా ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు.

యాచకులకు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

హనుమాన్ జంక్షన్‌లో దాతల సహకారంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో రెండోవారం యాచకులకు అన్నదానం చేశారు. ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రతి మంగళవారం యాచకులకు ప్రసాదం వితరణ సమితి ద్వారా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార సమితి సభ్యులు పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర, మండల కన్వీనర్ కాలి కిరణ్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సింగంశెట్టి ఆదినారాయణ

216 పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని కవుతరం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు, పశుసంవర్ధక శాఖ గుడ్లవల్లేరు వారి సహకారంతో మంగళవారం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. 216 పశువులకు చికిత్సలు నిర్వహించి అవసరమైన పశువులకు ఇంజక్షన్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 86 పశు పోషకులకు మినరల్ మిక్సర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జిల్లా పశు శాఖ వైద్యులు డాక్టరు కె.చంద్రశేఖర్, డి.రత్నశ్రీ, ఎడిఇ లక్ష్మీనారాయణ, ప్రభాకరరావు పాల్గొన్నారు. లయన్స్ సభ్యులు శ్రీరామ మూర్తి, ఫణి గోపాల్, ఉమామహేశ్వరరావు, వివిఎస్ చౌదరి, పి.రవికుమార్, రామకృష్ణ, పరంధామయ్య, సుబ్రహ్మణ్యం, బోస్, శ్రీ వెంకటేశ్వరరావు, సుధాకర్, మోహనరావు, చిట్టిబాబు, విశ్వం పాల్గొన్నారు వైద్య సేవలందించిన వారికి వల్లభనేని బాబూరావు భోజనం, టిఫిన్ ఏర్పాటుచేశారని ఆదినారాయణ తెలిపారు.

వంశీకి బైబై చెప్పాలి : అర్జునుడు

గన్నవరం (ఉంగుటూరు) : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వల్లభనేని వంశీని ఓడించటం ద్వారా ప్రజలు ఆయనకు బైబై చెప్పాలని శాసనమండలి సభ్యుడు, టీడీపి ఇంఛార్జి బచ్చుల అర్జునుడు అన్నారు. ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనుక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాటిపాముల నాగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొకినాల నాగేశ్వరరావు, కడియాల ఉమా మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోనే ఎక్కువ మంది రౌడీషీటర్లు : పవన్

గుడివాడ : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జనసేనను రౌడీ సేనగా విమర్శించటం పట్ల ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు సందు పవన్, పాలంకి సారథి తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక భాస్కర్ థియేటర్ రోడ్డులోని పాలంకి సారథి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రౌడీషీటర్లు ఉన్న ఏకైక పార్టీ వైసీపీయేనన్నారు.

మత్తు పదార్థాలతో జాగ్రత్తగా ఉండాలి

గన్నవరం : గన్నవరం మండలం దావాజీగూడెంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'మాదక ద్రవ్యాలు-దుష్పరిణామాలు'పై మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి.శ్రీవల్లి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం బాలలపై ఎక్కువగా ప్రభావం చూపుతోందన్నారు. 'మాదక ద్రవ్యాలు - దుష్పరిణామాలు'పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 20న పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం, బహుమతి ప్రధానోత్సవం జరిగిందన్నారు. దావాజి గూడెం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.విజయ రామారావు, ఉపాధ్యాయులు కెఅన్నపూర్ణ, సచివాలయ మహిళా పోలీస్ కె.అనిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మడఅడవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖరరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ

జిల్లాలో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

మొక్కలను పరిశీలిస్తున్న రాజశేఖరరావు

చేపడుతున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖరరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయం వద్ద అటవీశాఖ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖరరావు మాట్లాడుతూ జిల్లాలో అడవుల పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నదీ తీరా ప్రాంత గ్రామాల ప్రజలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తరుణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రాంతాలకు చేరేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మడ అడవులు లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పులిగడ్డ నర్సరీకి వివిధ మొక్కలు రానున్నాయన్నారు. త్వరలో వాటిని ప్రధాన రహదారులతో పాటు పలు ప్రాంతాల్లో నాటేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రాజశేఖరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ షరీఫ్, డివైఆర్ఓ ఏఎల్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఆర్టీసీ బస్సు డిపోలో బుధవారం ఉదయం 12 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఫోను ద్వారా తెలియజేయాలిసందిగా కోరారు. ప్రయాణీకులు సెల్ : 99 5922 5466కు ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డ్యామేజీ పోల్స్ మార్చడం వలన గ్రామంలోని 4,5,7 వార్డులలో బుధవారం ఉదయం 9 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. టిటిడి కళ్యాణ మండపం నుండి బజాజ్ షోరూం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని జిల్లా ఉప ఉపాధి కల్పన వారి కార్యాలయానికి స్థానిక గోల్డ్ ప్రిన్స్ గోల్డ్ ప్లాంటింగ్ జ్యువేలరీ ప్రైవేటు కంపెనీ మంగళవారం నూతన కంప్యూటర్‌ను బహూకరించారు. దాతలకు హిమాబిందు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు పాల్గొన్నారు.

సచివాలయాల అద్దె పెంచుతూ తీర్మానం

• విఎంసి స్థాయీసంఘంలో పలు అంశాలు ఆమోదం • దసరా పారిశుధ్య బిల్లుల చెల్లింపు అంశం వాయిదా

ప్రజాశక్తి-విజయవాడ: సచివాలయాల్లో విధులు నిర్వహించడానికి ప్రయివేటు బిల్డింగ్స్‌కు ఐదు శాతం అద్దె పెంపు చేస్తూ స్థాయి సంఘం తీర్మానించింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం జరిగింది. మొత్తం 11 అంశాలకు గాను పలు అంశాలు ఆమోదం పొందగా, పలు అంశాలు వాయిదాకు దారితీశాయి. ప్రయివేటు బిల్డింగ్స్‌లో సచివాలయాలు నిర్వహిస్తున్న వాటి అద్దె ఐదు శాతం పెంచుతూ సమావేశం ఆమోదించింది. సర్కిల్-3 పరిధిలో 100 సచివాలయాలకు గాను 56 వార్డు సచివాలయాలు ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తుండగా, మరో 44 సచివాలయాలు ప్రయివేటు భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితే వీటిలో మూడు ప్రయివేటు భవనాల లీజు కాలం గత జూన్ 30కు పూర్తి అయింది. వీటి లీజు కాలం పొడిగించడానికి భవన యజమానులు అంగీకరించినందున, ప్రస్తుత అద్దెపై ఐదు శాతం పెంచుతూ సమావేశం నిర్ణయించింది. పాత అద్దె నెలకు రూ. 40 వేలు ఉండగా, ప్రస్తుతం పెంచుతున్న ఐదు శాతం ప్రకారం నెలకు రూ. 42 వేలు అవుతుంది. దీని ప్రకారం ఏడాదికి రూ. ఐదు లక్షల నాలుగు వేలు మొత్తం ఖర్చు అవుతుంది. అదనంగా రూ.24 వేలు అదనపు ఖర్చు అవుతుంది. గతంలో రూ.4.80 లక్షలు ఉండగా, ప్రస్తుతం రూ. 5.04 లక్షలకు పెంచుతూ, దీనిని జనరల్ ఫండ్ నుంచి జమ చేయాలని స్థాయి సంఘం తీర్మానించింది. గత "దసరా పండుగ" సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడానికి అయిన ఖర్చును సదరు టెండర్ దారుడికి చెల్లించాల్సిన నిధుల అంశాన్ని స్థాయి సంఘం సమావేశం వాయిదా వేసింది. దసరా సందర్భంగా 13 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడానికి వెయ్యి మంది కార్మికులను వినియోగించిన విషయం తెలిసిందే. అయితే ఐదు వందల మంది కార్మికుల చొప్పున రెండు వేర్వేరు టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేయించిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి రోజుకు రూ. ఐదు వందల చొప్పున, వెయ్యి మంది కార్మికులకు 13 రోజులకుఅయిన రూ. 65 లక్షలను జనరల్‌ఫండ్ ద్వారా జమ చేయాల్సిన అజెండాలోని 2,3 అంశాలను స్థాయి సంఘం తాత్కాలికంగా వాయిదా వేసింది. నగరపాలక సంస్థకు చెందిన డాక్టర్ ఎన్‌టిఆర్ పార్కింగ్ -కం- కమర్షియల్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించిన షాపులలో మిగిలిన 48 షాపులకు గాను ప్రస్తుతం ఏడు షాపులను టెండర్ కం బహిరంగ వేలం ద్వారా మూడు సంవత్సరాల లీజుకు కేటాయించు అంశం వాయిదా పడింది. 24వ డివిజన్‌పరిధిలోని ఐజిఎంసి స్టేడియంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను రూ. 24.49 లక్షల అంచనా వ్యయంతో జనరల్‌ఫండ్ ద్వారా ఖర్చు చేసి అభివృద్ధి చేయాలన్న అంశాన్ని ఆమోదించారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు వై ఆంజనేయరెడ్డి, కుక్కల అనిత, ఇతర సభ్యులతో పాటు ఎసిజి శ్యామల, ఎసి ప్రాజెక్ట్సు కెవి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకరరావు, సిటీ ప్లానర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్, సభ్యులు

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్‌లోని కొండ ప్రాంతంలో దీపావళి రోజున అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను మాజీ మంత్రి ఎం.కె.బేగ్ తనయుడు ఎం.ఎస్.బేగ్ మంగళవారం పరామర్శించారు. ఆయా కుటుంబాలకు రూ.20 వేలు నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కొప్పుల గంగధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పారిశపోగు రాజేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ల ఈశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మైలపల్లి రాజు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం రూ.3.13 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం మహామండపం ఆరో అంతస్తులో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 17 రోజులకు నగదు: రూ.3,13,34,270, బంగారం 994 గ్రాములు, వెండి 7 కేజీల 435 గ్రాములు యాత్రికులు హుండీల ద్వారా సమర్పించుకున్నారు. ఆన్‌లైన్ ఈ- హుండీ ద్వారా రూ.55,623 విరాళంగా వచ్చినట్లు ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-నందిగామ: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 97వ జయంతి వేడుకలలో భాగంగా మంగళవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. నందిగామ పట్టణంలోని శ్రీ సత్య సాయి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా వారి 97వ జయంతి గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

160 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని గోపీనేనిపాలెం గ్రామంలో మంగళవారం కొమరగిరి చారిటబుల్ సొసైటీ, చిన్నవటపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.. గోపినేనిపాలెం మరియు పరిసర గ్రామాల నుండి దాదాపు 160 మంది వరకు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. ఎనిమిది మందికి కంటి ఆపరేషన్‌కి రిఫర్ చేయగా వారిని ప్రత్యేకంగా హాస్పటల్ వారి బస్సులో ఆపరేషన్ నిమిత్తం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకులు కొమరగిరి భరద్వాజ్ మాట్లాడుతూ కొమరగిరి చారిటబుల్ సొసైటీ, శ్రీ సాయి సెంచరీ హైస్కూల్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా మక్కపేట, పరిసర గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సెంచరీ స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత, పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాల డాక్టర్లు భవిత, మానస, విద్య, పీఆర్‌ఓ రాఘవ పాల్గొన్నారు.

34వ డివిజన్లో మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-విజయవాడ: పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటిన్ ఏర్పాటు చేసినట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ 28వ రోజు మంగళవారం కేదారేశ్వరపేట 34వ డివిజన్ పండ్ల మార్కెట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్లలో రోజుకో ప్రాంతంలో కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మొబైల్ వాహనం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ నాయకులు కొట్టేటి హనుమంతరావు, డివిజన్ అధ్యక్షులు అడ్డూరి కొండలరావు, నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, గణప రాము, కామా దేవరాజు, గుర్రం కొండ, పేరబత్తుల రమణ, నాగోతి రామారావు, బ్రాహ్మణ సంఘం నాయకుడు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

నాగేశ్వరరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-నందిగామ

జరబన నాగేశ్వరరావు నందిగామ నియోజకవర్గంలో సిపిఐ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. మంగళవారం జరబన నాగేశ్వరరావు మొదటి సంస్కరణ సభ నందిగామలో జరిగింది. నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు, అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపుడి శంకర్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు చలసాని వెంకటరామారావు, ఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర స్థానిక నాయకులతో కలిసి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరి సుబ్బారావు, సహాయ కార్యదర్శి కట్టా చామంతి, పట్టణ కార్యదర్శి హనుమంతరావు (అంజి), వీరయ్య, రాజు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స ఎంతో కీలకం : సమరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆపదలో ఉన్నవారికి సకాలంలో ప్రథమ చికిత్స చేసి ప్రాణదానం చేయవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ జీ. సమరం అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం, రెడ్‌క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఆ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సకాలంలో ప్రథమ చికిత్సను అందిస్తే ఆ వ్యక్తి ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు. ప్రథమ చికిత్సను ప్రపంచంలో మొదటిసారిగా అస్మార్కు అనే జర్మన్ వైద్యుడు 1877వ సంవత్సరంలో సెయింట్‌జాన్ అంబులెన్స్ అసోసియేషన్‌ను స్థాపించారన్నారు. ప్రథమ చికిత్సలో సీపీఆర్‌కు చాలా ప్రముఖస్థానముందన్నారు. ఇటీవల గుండె సమస్యలతో ఆకస్మాతుగా పలువురు మరణిస్తున్నారన్నారు. వారికి వెంటనే సీపీఆర్‌ను నిర్వహించి సకాలంలో వైద్యుని వద్దకు తీసుకువెళ్తే వారు బతకటానికి అవకాశముంటుందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా విద్యార్థులకు ప్రథమ చికిత్సలో శిక్షణనిచ్చి వారిని నిపుణులుగా తీర్చిదిద్దటం ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయటానికి కషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రథమచికిత్స చాలా కీలకమైన అంశమన్నారు. ప్రమాదం సంభవించినప్పుడు వారికి ఆసుపత్రికి వెళ్లేలోపు సరైన ఆసరా లేదా ప్రథమచికిత్స అందక అనేక మంది మత్యువాత పడుతున్నారని చెప్పారు. ప్రథమ చికిత్సలో శిక్షణ పొందటం ద్వారా ఎంతో మందికి ప్రాణదానం చేయవచ్చన్నారు. ఐదున్నర దశాబ్ధాలుగా వైద్యరంగంలో విశేషమైన సేవలందిస్తున్న డాక్టర్ సమరం స్వయంగా ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వటం గొప్పవిషయమన్నారు. కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. శేషగిరిరావు నిర్వహించగా, రెడ్‌క్రాస్ట్ సొసైటీ సభ్యులు మూర్తి, ఎన్‌ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్. సాంబశివరావు, డీ. పవన్‌కుమార్, అధ్యాపకులు అలీబాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్థంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ
సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.